




రామలింగం అంటే ఆఫీసులో జనం గడగడలాడ్తారు. పొద్దున్న వచ్చి వాడు సాయంత్రం వెళ్ళేవరకూ ఎవరిమీదో ఒకరి మీద దూంధాములు చేస్తూనేవుంటాడు 'రామలింగం ఎప్పుడూ పుల్లూ, పుల్లుమంటూ వుంటాడని, సెన్సాఫ్ హ్యూమర్ కొత్తిగా తెలియనివాడని' అందరూ వెనక అసహ్యించుకుంటూ వుంటారు. ఆఖరికి రామలింగం స్టెనో విమల కూడా ముళ్ళమీద నిలబడ్డట్టు పని ముగించుకుని బయటపడ్తుంది. ఆమె నాలుగేళ్ళ సర్వీసులో పదిమంది ఆఫీసర్లని చూసింది. అందులో మూడొంతులమంది ఆఫీసర్లు స్టాఫ్‌తో యెలావున్నా తనముందు గౌరవంగా మర్యాదగా ప్రవర్తించేవాళ్ళనే చూసింది. రామలింగం కనీసం ఆడదని గౌరవం కూడా వుంచేవాడుకాడు. పనిలో యేమాత్రం తేడావున్నా కడిగిపారేసేవాడు. విమలకి అర్థంకాని విషయం—చాలామందికి అనూహ్యమైనదీ, పాతికేళ్ళు నిండకుండా తారాజువ్వలా పైకొచ్చిన తెలివైన రామలింగానికి యింత కోపం యెందుకని?



సంసార ఝంఝాటనలో ప నిగినవాడు కాదు. నావానత్తా వెనక లేరు. న్నది తల్లీ దండ్రీ, ఓ పెళ్ళికాని చెల్లెలూనూ ..

ఓ రోజు ఆఖరికి విసిగి విమ అనుకుంది కూడా తనలో తను 'పెళ్ళి అయి యిలాంటి రకాలు చప్పగా చల్లారిపోతారు. ఆడగాలి తగలకే ఈ దురవస్త' అని.

* * *

రామలింగం తలతిక్క ముక్ కపం తల్లి కాంతమ్మగారికి తెలియందికాదు. తెలివైన వాడనీ, ఇంటిబరువు మోస్తున్నా డనీ భర్తకి నచ్చజెప్పి తను సర్దుకుపోతూవుం ంది. కానీ ఎదిగిన కూతురు శారద కాలేజీలో చదువు కుంటోన్న చిన్నకొడుకు వాసు అన్నగారి కోపానికి బలి అయినప్పుడల్లా తల్లిమీద విసుక్కునేవారు. కొడుక్కి ళ్ళి అయితే అన్నీ సర్దుకుంటాయని ఆవి కో వెర్రి నమ్మకం. అందుకే అంది.

"ఎన్ని సంబంధాలు కాదంట వురా. నీ కడుపునో కాయ కాస్తే చూసి తరించాలని వుందిరా."

"నేను చాలాసార్లు చెప్పాన ముందు శారదకి పెళ్ళి కుదరనీ. దాని ళ్ళి అయితే మనం గట్టెక్కినట్టే."

"అదికాదురా, శారద...." తల్లి ఆగి పోయింది.

"ఏమిటిట."

"ఏం చెప్పమంటావు. నా న్న గా రి తో అనకు. అది సీతారామయ్యగారని పెద్ద వీధిలో వుంటారుట. ఆయనగారి కొడు ని ప్రేమిం చిందిట. అతగాణ్ణి తప్ప మరె ర్నీ చేసుకో దుట."

రామలింగం చర్రున లేచాడు. "బుద్ధి లేదా ప్రేమించడానికి."

"అదికాదురా, రామం! నువ్వు బాగా ఆలో చించు. కోప్పడి లాభలేదు. నువ్వెళ్ళి సీతా రామయ్యగారితో మాట్లాడు."

"శా దని పిలు. నేనడుగుతాను. వెర్రి వేషాలు వేస్తోంది."

శారద లోపలినుంచి వచ్చింది. లోపలి నుంచే అంతా విన్దేమో, "అవునన్నయ్యా. అమ్మ చెప్పింది నిజం."

"నీకు బుద్ధుందా! మేం అంతా చచ్చాం అనుకున్నావా!"

శారద మాట్లాడలేదు.

"ఎవర్నడిగి ప్రేమించావు? ఎంత ధైర్యం నీకు!" రామలింగం మూడోకన్ను తెరిచాడు.

ఒకరి అనుమతితో ప్రేమించడం జరగ దనీ. ధైర్యం లేకపోతే ప్రేమ ఫలించేదే లేదనీ తెలుసున్నా శారద కిమ్మనలేదు. అన్న గారు పెట్టే చీవాట్లని వింటూ వాటికి ఒడి పట్టసాగింది—లోలోపల మండిపోతున్నా!!!

* * *

రామలింగం కోపం అంతా చల్లారిన తర్వాత కూల్‌గా మారి ఆలోచిస్తే—తల్లి చెప్పిన హితవాక్యాలు జమచేసుకుంటే శారద చేసిన పనేమీ ఘోరమైంది కాదనిపించింది. 'కాలానుగుణంగా పోవాలనే' చిన్న నీతి తల్లికి తోచడం రామలింగానికి ఆశ్చర్యంగా వుంది. సరిపెట్టుకోవడం తన చేతుల్లో పనయినా, చిరు బురులాడ్డం అలవాటయిన మూలంగా తనకి ఆలస్యంగా వివేకం వస్తుందంటే రామలింగం నమ్మడు.

రామలింగం వెళ్ళేసరికి సీతారామయ్య గారు ఇంట్లో లేడు. జనార్ధనం వున్నాడు. అతణ్ణి పరకాయించి చూశాడు. తన చెల్లెలు ప్రేమించిన మనిషి. తనకి కాబోయే బావ గారు. కోపం వచ్చింది. తల పగలడం మొదలయ్యింది.

జనార్ధనం అంటే యెవరో కాదు. తన క్రింద, తన ఆఫీసులో పనిచేసే గుమాస్తా!! తను గెడ్డం క్రింద బెల్లంముక్క కొట్టవల్సింది తన సబార్డినేట్‌కి!!!

"కూర్చోండి!" అన్నాడు నమ్రతగా జనా ర్ధనం.

"అక్కరలేదులే." ము ఖం చిట్లించు కున్నాడు.

"నాన్నగారు ఇంట్లో లేరు. మీరు వచ్చింది వారికోసమా??"

"కాదు." రామలింగం ముక్కుమీద కోపం తప్పటడుగులు మానేసి శివతాండవం మొదల పెట్టింది.

"చదువుకున్నావ్, ఎందుకూ? గడ్డితిన్నా!! ఉద్యోగం చేస్తున్నావ్, దేనికీ? ఏడవనా!!! ఆడపిల్ల ఒంటరిగా కన్పించిందని బుట్టలో వేయాలని చూస్తావా?! నామీద కోపంతో నా చెల్లెల్ని మోసం చేస్తావా?" రామలింగం గ గబా అనేశాడు.

జనార్ధనం తలవంచుకున్నాడు. మబ్బులూ వురుములూ మెరుపులూ లేకుండా వర్షం రావడం అంటే యెలా వుంటుందో రామ లింగం పరిచయంతో అనుభవమే అయినా యీసారి వచ్చిందీ వస్తున్నదీ వర్షంకాదు పెనుతుఫాను.

"శారద అంటే నాకు చాలా మంచి అభిప్రాయం వుండి."

"నోర్మయ్!"

"అన్నయ్యా!" అంటూ లోపలినుంచి వచ్చిన విమల అన్నగారి ముందు నిలబడ్డ రామలింగాన్ని చూసి ఆశ్చర్యపోయింది. ఆ తర్వాత రామలింగం చెరుగుతున్న నిప్పులు, కురిపించే వేడీ చూసిన తర్వాత సంగతి అర్థమయ్యింది.

అందుకే నెమ్మదిగా "వాడ్ని మీరు సరిగ్గా అర్థంచేసుకోలేదు." అంది.

"నో నో, ఐ డిస్‌లైకిట్. మైండ్ యువర్ బిజినెస్." రామలింగం అన్నాడు.

"సారీ సార్. దిసీజ్ నాట్ ఆఫీస్. హియర్ ఐ యామ్ నాట్ యువర్ స్టెనో. మై నేమ్ యీజ్ విమల." అంది.

"యూ క్రూక్స్." అన్నాడు వణుకుతూ.

"ఆడపిల్ల నిచ్చుకునేవాళ్ళకి అహంకారం వుంటే అది ఓ అవకరం అవుతుందని అనడం యీ రోజుల్లో అన్యాయం. కానీ మీ వల్ల మాత్రం ఆ అమ్మాయి లైఫ్ పాడవుతుంది. మీరెలాగూ." విమల ఆగిపోయింది.

రామలింగం స్కూటర్ యెక్కి యమ స్పీడ్‌లో ఆఫీసు మొహం పట్టాడు.

* * *

విమల టైప్‌మెషీను ముందు కూర్చుంది. చేతిలో పెన్సిల్‌తో పెదాలమీద రాసుకుంది. యేం చెయ్యాలో తోచకుండా వుంది. రామలింగం యిచ్చిన డిక్టేషన్‌తో తోకపుస్తకం ఫేన్‌గాలికి యెగిరి చప్పుడు చేస్తోంది.

తన చేతుల్తో అన్నగారి మీద అభాండాలు చిత్రిస్తూ మెమోటైప్ చేయవల్సివుంది. అన్నగారు చేయని నేరాల్ని పదింతలు చేసి రామలింగం వుద్ధృతంగా అందులో చిత్రించాడు. తనకి తెలుసు_రామలింగం యీ పని ఎందుకు చేస్తున్నదీ....

అందుకే విమల ఆ సమయంలో పదే పదే ఆలోచిస్తోంది. యేదో ఒకటి చెయ్యాలి. ఆఫీసరు అన్యాయం చేస్తూంటే చూస్తూ వూరుకో కూడదు. ఆయన తన అహంకారాన్ని అవకాశాన్నీ వుపయోగించుకుంటూంటే ఐదేళ్ళ పెర్సనల్ సెక్రటరీ కమ్ స్టెనో తనేం చెయ్యాలి....

అందుకే లంచ్ అవర్‌లో కూర్చుని నాలుగు తెల్లకాగితాలు తీసుకుని తనకి అలవాటయిన భాషా పరిజ్ఞానాన్నంతా వుపయోగించుకుని_ఆపైన అక్కడక్కడా డిక్షనరీ సహాయంతో పెద్దసైజు భారతం టైపు చేసింది.

చదువుకుంది. నవ్వొచ్చింది. పెన్సిల్ మొనతో నుదురు మీద పడ్డ కురుల్ని చెవుల మీదకి తోసుకుంది. రవికలోపల, బ్రా మధ్య చిక్కుకున్న లాకెట్‌ని బయటకి వేసుకుంది. హేండ్‌బాగ్ తెరిచి లిప్‌స్టిక్,పౌడర్ ఉన్నాయో లేవో చూసుకుంది.

అవును....రామలింగం తనని ఒంటరిగా చూసి, డిక్టేషన్ పేరుతో లోపలికి పిల్చి అవమానించాడని ఆ నాలుగు పేజీల కథలోవున్న సారాంశం....ఇదివరలో తనని చాలాసార్లు ఈ విధంగానే టీజ్ చేశాడని నేరారోపణ.... పైగా వెనకటి స్టెనో రిజైన్ చేయడంలో ముఖ్య కారణం, రామలింగంగారి కృష్ణలీలలే అని నిందారోపణ.

* * *


అభిమాను లందరికీ దీపావళి శుభాకాంక్షలు!

ఫోన్ : 447528

మా నూతన ఎయిర్‌కండిషన్డ్ షోరూమ్‌కు విజయం చేయండి!

సరిక్రొత్త నమూన వెండి ఆభరణాలను తయారుచేయుటలో ప్రసిద్ధిగడించినవారు,

నాణ్యమైన వజ్రాలకూ, ఆభరణాలకూ, వెండి పరికరాలకూ నిలయమైనచోటు

KOPPARAM RAMIAH CHETTY JEWELLERS
AIR-CONDITIONED


కొప్పారం రామయ్య శెట్టి

(ఏర్ కండిషన్ షో రూము)

వెండి పరికరములు, నగలు, వజ్రముల వ్యాపారులు

"జైన్ భవన్", 92, సర్ త్యాగరాయ రోడ్,

పాండీ బజార్, టి. నగర్ * మద్రాసు - 600 017




షేవ్‌గాలి బెజవాడ కొండలలోంచిలా కొడ్తోంది రామలింగాన్ని. బొంబేడయింగ్‌వాళ్ళ డోర్ కర్టెన్స్ వూగిసలాడుతూ అందులో డిజైన్ త్రాచుపాములా కన్పిస్తోంది. పెన్సిల్ కట్టర్ చక్రాయుధంలా వుంది. టేబిల్ మీద మిర్రర్‌లో తన నీడ బదులు, విమల విరాట్ స్వరూపం నవ్వుతూ తేల్తోంది.

ఆఫ్టరాల్....తన సెక్రటరీ తన ప్రవర్తన మీద అభియోగం తేవడం. అవమానం కాదు. తల తీసేసినట్టయ్యింది. పైగా విమల,ఎడ్వాన్స్ కాపీ హెడ్డాఫీస్‌కి ముందే పంపివున్నట్టు రెడ్ మార్క్ చేసింది.

"ఇదేమిటి" అన్నాడు అంతా చదివి.

"మీ ప్రవర్తనకి ముంజేతి కంకణం."

"నాన్సెన్స్....యిలాస్కాండల్స్ చేస్తావా నా మీద."

"యిది అంతర్జాతీయ మహిళా సంవత్సరం సార్....పైగా నేను పెళ్ళికాని ఆడపిల్లని మీరా బ్రహ్మచారి అందునా నేను అందంగా వుంటాను. మీకు మతి చలించడంలో తప్పే వుండ కూడదు. నలుగురూ నమ్మేట్టుగా కాదు. జరిగి వుండదంటే ముక్కు మీద వేలేసుకుంటారు...."

"నువ్వు తెగించావ్....మీ అన్నయ్యని."

"యింటి విషయాలు ఇక్కడ అనవసరం. మీరు తెగించారని నా అభియోగం వస్తోను."

రామలింగం వుడికిపోయాడు. అప్పటికే లేచి వున్నాడేమో అతనికి అందుబాటులో వున్న విమల ఆడతాచులా కన్పడింది.

యేంచేస్తున్నాడో. యేం చేయకూడదో ఆలోచన లేకుండా పోయిన రామలింగం—ఆ క్షణం వుత్తుంగ తరంగమై విమలని తన చేతితో దగ్గరకు లాక్కున్నాడు. కుర్చీ హేండిల్ మీద చెయ్యి ఆన్చుకున్న విమల అనుకోని ఆ హటాత్ పరిణామానికి తట్టుకునే లోపునే ఆమె బుగ్గలమీద రామలింగం ముద్దు పెట్టుకోవడం జరిగిపోయింది.

జేబురుమాలుతో బుగ్గలు తుడుచుకుని విమల బయటకు వెళ్ళిన తర్వాత రామలింగం గదంతా కలయ తిరుగుతూ, తన జేబు రుమాలుతో చెందురు తుడుచుకున్నాడు.

రామలింగానికి తన చర్య అసహ్యకరమైందని అన్పించింది. ఘోరమైన నేరం అని తోచింది, అయితే యిరవై ఐదేళ్ళ తన మగతనానికి మొదటిసారి యేదో మధురమైన అనుభూతి దొరికినట్టు చేదైన ఆ అనుభవం—

సరికొత్త సంగీతానికి నాందీ పలికినట్టుగా, శరీరంలో కొత్తగాలి రక్తంలో కలిసి ప్రవహిస్తోన్నట్టుగా గిలగిలలాడి పోయాడు.

* * *

"విమలా ..

నేను తప్పు చేశాను. క్షమించు. నువ్వు నా వుద్యోగం పోవడానికి విత్తనం జల్లావని ఆ క్షణంలో అంతటి ఆవేశం వచ్చింది. కాని ఇప్పుడు ఆలోచిస్తే అన్పిస్తోంది.... నాకు నువ్వు మరో వుపకారం కూడా చేశావు. నా ముక్కుమీద వుండే కోపానికి తాడు వేసి వదిలావు. అంతటితో వూరుకోకుండా నాలో కొత్త కదలికలు ప్రవేశ పెట్టావు. వుద్యోగం పోయినా నాకు నీ మీద యిష్టం పోదేమో నేనంటే నీకు యే మాత్రం ప్రేమ వుండదని తెల్సు. కానీ నువ్వు నాకు కావాలి.

యేదో ఒకటి తెలియజెయ్యి....

రామలింగం.

విమల వుత్తరం చదువుకుని, ఆ ఉత్తరం కొనలతో గెడ్డం మీద బుగ్గలమీద సుతారంగా గీసుకుంది. ఆ వుత్తరం చదవడం అప్పటికది పదోసారి.

అన్నగారికోసం తనో అడుగు ముందుకు వేసి అవమానం మూటగట్టుకున్నాననే ఆలోచన రాకపోలేదు. యేదో చేయాలనుకుంటే మరేదో జరిగిందనీ దాని పర్యవసానం వూహిస్తే భయం వేసిన మాట కూడా నిజం. అసలు రామలింగంతో తనెందుకూ ఛేటీకి దిగింది. తను వూహించింది యేమిటి?? జరిగింది యేమిటి?! ప్రాక్టికల్ జోక్ అంటారే- అలా చేశాడు రామలింగం తనని రామలింగం తన బుగ్గమీద ముద్దు పెట్టుకున్నప్పుడు తనేం చేసింది!! ఆశ్చర్యపోయింది. మరేదో అయ్యింది. కానీ కోపం రాలేదేం!!

విమలకి రామలింగంతో తన ఏణ్ణర్థం పరిచయం గుర్తొచ్చింది. అతణ్ని మౌనంగా స్టడీచేసిన ఘడియలు చిరు సవ్వడులు చేయడం మొదలుపెట్టాయి. మెదడులో అందుకే—

"మీరంటే నాకు కోపంలేదు. యెందుకుండాలి కోపం!! అన్నయ్యని మీరు అవమానించారని అలా చేశాను. మీ ముక్కుమీద కోపానికి తాడు వేయగల్నా అనుకున్నాను. కాని ఆ తాడుతోనే నన్ను నేను ముడి వేసుకుంటాననీ మనిద్దరం అందమైన చిక్కుల్లో పడతామని నేనూ వూహించలేదు. సద్గుణాలే కాదు, మనిషిలో వుండే చిన్న చిన్న దుర్గుణాలు కూడా కథల్ని సృష్టించగలవని, మనుషుల్ని దగ్గర చేస్తాయనీ నాకేం తెలుసు.... నిజానికి మీకు అంతపాటి కోపం లేకపోతే మీరీమంచి నిర్ణయానికి వచ్చి వుండరని నా నమ్మకం మీది అందమైన కోపం.

మీ, విమల...."

